యిష్టంలేనట్టు తలతిప్పి బయటకు చూడసాగింది.

"నే నీ ఉద్యోగం చెయ్యలేనని మీ రెలా చెబుతున్నారు?" బైటకుచూస్తున్న జయంతి అర్థమవ్వకుండా వుండలేకపోయింది.

"కొంతమందిని చూస్తూనే కొన్ని విషయాలు అర్ధమైపోతాయి. మీ సంగతి తెలియకపోయినా వనితా విహార్ సంగతి బాగా తెలుసు."

జయంతి యేదో సమాధానం చెబుదాం అనుకునే లోపలనే యిల్లు వచ్చేసింది.

"అరె ఆపండి, ఇక్కడే" సడెన్ బ్రేక్‌తో కారు ఆగిపోయింది.

"థ్యాంక్స్ వస్తాను." ఇంకోమాట చెప్పకుండా, చెప్పేందుకు అవకాశం ఇవ్వకుండా జయంతి డోరు తెరుచుకుని దిగింది.

"ఎక్కడా యిల్లు? ఫర్వాలేదా?"

"అదుగో ఆ కన్పించేదే. వస్తాను"

"ఆల్‌రైట్. గుడ్‌నైట్." అంటూ అతను జయంతి వేసిన తలుపు సరిగ్గా పడలేదని గ్రహించి ముందుకు వంగి చెయి చాచాడు.

"ఇంతకీ నే నడగలేదు. మీరూ చెప్పలేదు మీ పేరు?" బొమ్మలా నిలబడిపోయిన జయంతి అతనివైపే చూస్తూ అడిగింది.

"నా పేరా?" తలుపువెయ్యబోతున్న అతను ఆగి "అవును నిజమే-సుమిత్రాదేవి నన్ను పరిచయం చెయ్యనేలేదుగదా! మీకు తెలుసుకోవాలని కుతూహలంవుంటే నాపేరు రాజశేఖరం-" అన్నాడు డోరులాగి గట్టిగా వేసేస్తూ.

"రాజశేఖరమా?"జయంతి చేయి అనుకోకుండా గుండెలమీదకు వెళ్ళింది. కళ్ళు వెడల్పుఅయినాయి.

"అవును. అలాచూస్తారేం? మీకు నచ్చలేదేమో! తెలిసినవాళ్ళు శేఖరం అని. ఆప్తులు, స్నేహితులు రాజా అని పిలుస్తారు. వస్తాను. గుడ్‌నైట్-" కారు వెళ్ళిపోయింది


"మైగాడ్! రాజశేఖరం!" ఊపిరిపీల్చుకోవడం మర్చిపోయింది జయంతి.

(ఇంకా వుంది)

---

● ఒకగొప్ప తెలుగువాడికి షష్టిపూర్తి జరుగుతోంది. ఆయన్ని గంటసేపుగా ఇంద్రుడు, చంద్రుడు అని ప్రశంసిస్తూ అలిసిపోయిన ఒకవక్త ఆ వూపులో ఉత్సాహం పట్టలేక, "వీరు షష్టిపూర్తి చేసుకోవటం నాకుచాలా ఆనందంగావుంది. త్వరలోనే వీరికి నూరేళ్లనిండి శతజయంతి కూడా చేసుకోగలరని ఆశిస్తున్నాను" అనేసి నాలిక్కరుచుకున్నాడు.





# స్నేహం

బలరామ

"అమ్మాయి బాగానే ఉంది కదూ?" అన్నది సావిత్రి.

రైలు నత్తకన్నా వేగంగానే పరుగెత్తుతోంది. ఆ సెకండ్‌క్లాస్ కంపార్ట్‌మెంట్‌లో వాళ్ళుముగ్గురూ కాక మరోయిద్దరు- భార్యా,భర్త కాబోలు-ఉన్నారు. కిటికీదగ్గర కూచుని బైటికి చూస్తూన్న పార్థసారథి సావిత్రి ఉత్కంఠతకు తనలోతానే నవ్వుకో సాగాడు.

ఆమెకే అర్థంకాలేదు. ఒకనిముషంపోయాక "చాల్లే" అన్నది. ఆతర్వాత ఆమె ఆలోచన ఆ పిల్లమీదికిపోయింది. చెంపకి చారెడేసి కళ్ళు, తనకిమల్లేనే బారెడు జడా. కుంద నపుబొమ్మలా ఉందా అమ్మాయి. సారధికి. ఆ పిల్లకి పెళ్ళికాదా ?

సారధి తన ఆలోచనల్లో తా ను ం డి పోయాడు. అతనికి చూసివచ్చినఅమ్మాయిని గురించి నిశ్చితంగా యింతవరకూ ఎలాంటి అభిప్రాయం ఏర్పడలేదు. ఆ అమ్మాయి తాను ఊహించుకున్న సు ం ద రి లా గా ఉన్నదో లేదో కూడా అతను చెప్పలేకుండా ఉన్నాడు. నిజంచెప్పాలంటే. తన ఊహా సుందరి రూపం ఏవిటో ఆతని మనసులోనే స్పష్టంగాలేదేమో ? అతని స్నేహితుల్లో చాలామందికి పెళ్ళిళ్ళయినాయి. కొ ం త మంది తండ్రులయినారుకూడా. వా ళ్ళ లో ఎక్కువమంది భా ర్య లు అద్భుతమయిన సౌందర్యవతులుకారు. కొంతమంది అనాకా రిగా ఉన్నారుకూడా. అట్లాంటివాళ్ళని చూసి చూసి ఎట్లాచేసుకున్నారా అని అ త ను ఆశ్చర్యపోయేవాడు. ఇప్పుడనిపిస్తోంది- వాళ్ళు తనలాగానే యిదమిత్థమని ఏదీ నిర్ణ యించుకోలేక ఏదో ఊహించుకుని, మన సుని నమ్మించుకుని, వాళ్ళని పెళ్ళిచేసుకుని ఉండాలి. తనూఅట్లాగే చెయ్యవలసివొస్తుందా అని భయంవెయ్యసాగిం దతనికి.

ఇంటిదగ్గర నరసింహంగారు, ముకుంద రామయ్యగారూ మాత్రం నిశ్చింతగా చద రంగం ఆడుకుంటూ, చుట్టలుకాల్చుకుంటూ కూచున్నారు. ఇంట్లోకి రావటానికి వీల్లేక పోవటాన పెళ్ళిసంబంధం చూడటానికి వెళ్ళలేకపోయిన రు క్మి ణ మ్మ మా త్ర ం గుమ్మందగ్గరనుంచుని వొచ్చే ప్రతి బండి వంకా ఆశగా చూస్తోంది.

చదరంగంలో తన ఆధిక్యం మరోసారి నిరూపించుకున్న నరసింహం "వీళ్ళింకా రాలేదేం బావా ? అన్నాడు గడియారం ఎనిమిదిగంటలు కొట్టటం విని.

"వొస్తార్లే !....మరో ఎత్తువేద్దామా?....' అన్నాడు ముకుందరామయ్య.

"కానియ్యి"

గుమ్మంలోనుంచున్న రుక్మిణమ్మకి ఈ మాటలు చెవులో చెప్పినట్టుగా వినిపించాయి. మగవాళ్ళిద్దరిమీదా ఆవిడకి వొళ్ళు మండి పోయింది. ఐనా వాళ్ళననుకుని ప్రయోజనం ఏవుంది. వాళ్ళిద్దరూ కలిసివుంటే ప్రపం చంలో ప్రళయం వొచ్చినా వాళ్ళకి పట్టదు. ఒక్కచోట చదువుకుని, వొ క్క చో ట ఉద్యోగాలు చేసి రిటైరై, అచోటే పక్క పక్కగా యిళ్ళుకట్టుకుని ఆ యిద్దరూ యిద్దరిలాగా కాక వొక్క ప్రాణంగానే యింతవరకూ బతికారు. అటు ముకుంద రామయ్యకీ బోలెడంతమంది బ ల గ ం వున్నారు. ఇటు నరసింహానికీ కావల్సినంత మంది చుట్టాలున్నారు. ఐ తే నే ం ? ఏ ముహూర్తాన వాళ్ళయిద్దరికీ స్నేహం కలి సిందోగాని ఆమానవులు చుట్టాల్నీ పక్కాల్నీ అందర్నీ మరిచిపోయారు. 'బావా బావా' అనుకుంటూ వొకళ్ళవెనక వొకళ్ళు తిరుగు తుంటారు. ఏం మనుషులో ? ఒక్కబాధ్యత పట్టదు. అనుకుంది రుక్మిణమ్మ. రాత్రి తొమ్మిది దాటాక, కడుపులో ఏమీ లేక పోవటంవల్ల నీరసంతో మాగన్నుపట్టాక రుక్మిణమ్మ వీధిలో రిక్షాలాగిన చప్పుడై





కళ్ళు తెరిచింది. సారధి. సావిత్రి, సుభ ద్రమ్మా అపసోపాలు పడుతూ లోపలి కొచ్చారు.

● ● ●

రెండు మూడు రోజులు గడిచాయి.

సావిత్రికి రోజు యుగంగా గడిచింది. సమయం గడుస్తున్నకొద్దీ ఆపిల్లకి ఎందుకో ఈపెళ్ళి జరగదనిపించ సాగింది. ఎన్ని సార్లడిగినాచిరునవ్వుతో 'పీయిష్టం'అంటాడు గాని ఏదీ తేల్చిచెప్పడు సారధి. సావిత్రి తనుగా అడగటానికి అభిమానం అడ్డొచ్చి తల్లి రుక్మిణమ్మతోనూ, తండ్రి నరసింహం తోను వొకటికి రెండుసార్లు అడిగించింది. ఊహుఁ ! అతను మాట్లాడలేదు. చివరికొక రోజున సారధి ఆఫీసునించి తి రి గొ చ్చి స్నానం అదీ చేసి గదిలో కూచునివుండగా పోయి పలకరించింది.

"అందరూ అడగటం ఐంది. ఇహ ను వ్వొచ్చావా ?" అన్నాడు సారధి నవ్వుతూ.

"అదికాదు బావా ! నీకు పిల్లని చేసుకో వాలనిలేదా ?" అన్నది సావిత్రి.

"లేదు."

"ఎందుకు లేదు ?"

"ఎందుకో లేదు ! అంతే."

"నువ్వు సరిగ్గా చూశావా అసలు ?"

సారధి నవ్వి "నీకు బాగా నచ్చిందా ?" అన్నాడు.

"ఆ"

"సుఖపడతా నంటావు ?"

"తప్పకుండా సుఖపడతావు బావా."

"ఐతే కానియ్యి. అడిగేదేంవుంది ?" అన్నాడతను.



"ఏమోయ్. మీ ఆవిణ్ణి ఇంటికి తీసుకొచ్చారా ? అబ్బాయా, అమ్మాయా ?"

"చెప్పుకో చూదాం."

"అబ్బాయి !"

"కాదు."

"అమ్మాయా ?"

"ఆ, ఆ, నీ కెవరో చెప్పేశా రన్నమాట అప్పుడే."

---

"నా కో స ం ఒప్పుకుంటున్నావా ?" అన్నది సావిత్రి.

సారధి నవ్వి "అదేమీ కాదులేవయ్యా! ....ఆలోచించుకోటానికి యింత వ్య వ ధి పట్టింది. అంతే" అన్నాడు.

సావిత్రి సంబరంగా "ఐతే....మావయ్య చేత ఉత్తరం రాయించనా ?" అన్నది.

"ఓకే" అన్నా డతను తలవూపి.

సావిత్రి చెప్పినవార్తవిని సుభద్రమ్మా, రుక్మిణమ్మా ఏనుగెక్కినట్టుగా సంబరపడి పోయారు. సావిత్రి కలమూ కార్డూ తీసుకు వెళ్ళి ముకుందరామయ్య చేతికిచ్చి "తెనాలి వారికి ఉత్తరంరాయి మావయ్యా!" అన్నది.

ముకుందరామయ్య స్నేహితుడివంక చూసి మునిమునినవ్వులు నవ్వాడు. నరసింహమూ నవ్వి ''మొత్తానికి సాధించావే అమ్మా!'' అన్నాడు కూతురితోటి.

సావిత్రి గర్వంగా తలెగురవేసింది.

ముకుందరామయ్య ఉత్తరం రాసిన నాలుగోరోజున తెనాలినుంచి కబురు తీసుకుని సుబ్రహ్మణ్యం దిగబడ్డాడు. సుబ్రహ్మణ్యం కూడా యింటి గుమ్మంలోకి రాంగానే, ఎదురుకున్నది సావిత్రినే. అతన్ని చూడంగానే సావిత్రికి చటుక్కున ఆనాడు రైల్లో సారథి అన్నమాటలు గుర్తొచ్చాయి. ఒక్క క్షణంపాటు తాను సిగ్గుపడాలో, కోపం తెచ్చుకోవాలో తేల్చుకోలేకపోయింది సావిత్రి. ఆ తర్వాత యింటికి వొచ్చినవాడిని వీధిగుమ్మంలోనే నిలబెట్టానన్న సంగతి గమనానికి వొచ్చి "లోపలికి రండి" అన్నది. సుబ్రహ్మణ్యం లోపలికి వొచ్చి కూచున్నాక "నాన్నగారు మావయ్యగారితో చెప్పమని పంపారు. ఆయనకి పనుల వొత్తిడి మూలాన రాలేకపోయారు. వారంరోజుల్లో మంచిరోజుచూసిముహూర్తం పెట్టించి కబురు చేస్తామన్నారు" అన్నాడు.

"మావయ్యగారు యింట్లోలేరు. వారొచ్చిందాకా ఉంటారా?" అన్నది సావిత్రి.

కొత్తమనిషి గొంతు వినిపించి వంటింట్లోనుంచి "ఎవరే అమ్మాయ్?" అంటూ వొచ్చిన సుభద్రమ్మ, సుబ్రహ్మణ్యాన్ని చూసి "నువ్వాబాబూ?....వారు యింట్లో లేరే?" అన్నది.

తను తెచ్చిన కబురు ఆమెకీ వినిపించి "నాకు ఊళ్ళో కొంత పని వుందండీ! మావయ్యగారు యింటికెప్పుడొస్తారో?" అన్నాడు సుబ్రహ్మణ్యం.

"రావాలి! నాయనా! మరోగంటకన్నా వొస్తారు" అన్నది సుభద్రమ్మ.

"నేను మధ్యాహ్నం మీయింటికి వొస్తానండి, వారితో చెప్పండి. అన్నాడతను లేస్తూ.

"అట్లాగే" అన్నది సుభద్రమ్మ.

సుబ్రహ్మణ్యం నమస్కారం చేసి వెళ్ళిపోయాడు.

సుబ్రహ్మణ్యం వెళ్ళిపోయిన పది నిముషాలకి ఈ లోకంలోకి వొచ్చింది సావిత్రి. ఆమెకి సారథి మాటల్లోని సత్యం నిరూపణ ఐపోయింది. సుభద్రమ్మ వొచ్చిందాకా అతను తనవంక ఎగాదిగాచూస్తూనే మాట్లాడాడు. సుభద్రమ్మతో మాట్లాడుతూకూడా ఆమెవంక దొంగచూపులు చూస్తూనే వున్నాడు. ఆ సంగతి, సారథి అట్లా అనకపోయివుంటే యిప్పటికీ తాను గ్రహించేది కాదేమో అనుకున్నది సావిత్రి. బావమీద ఆ పిల్లకున్న ప్రేమ, గౌరవం ఆ నిరూపణతో మరింత పెరిగింది.

సుబ్రహ్మణ్యం వెళ్ళిపోయిన అరగంటకి సారథి యింటికివొచ్చాడు. అతనిరాకకోసమే కాచుక్కూచున్న సావిత్రి వొక్కగెంతులో అతనిగదిలోకివెళ్ళి "మీ బావమరిది వొచ్చి వెళ్ళాడు బావా! వారంరోజుల్లో ముహూర్తం పెట్టిస్తార్ట" అన్నది.

"ఇకనేం? నీకు కావలిసినంత సందడి" అన్నాడు సారథి నవ్వి.

"చాల్లే!....ఐనా మిడిసిపడకులే. ముందుంది ముసళ్ళపండగ" అన్నది సావిత్రి.

"ఏవిటో అంత పండగ?"

''చూస్తావుగా! ... వొచ్చేఆవిడ ఊంగరాలవేళ్ళతో మొట్టకపోతుందా? నేను చూడకపోతానా? నీ రహస్యాలన్నీ చెప్పేస్తాను. నా కసి అంతా తీర్చేసుకుంటాను.''

''మా తల్లివికదూ? 'ఆ రహస్యం' మటుకు చెప్పకేం?'' అన్నాడు సారథి నవ్వకుండా.

సావిత్రి భ్రుకుటి ముడిచి ''ఏ రహస్యం?'' అన్నది.

సారథి పకపకనవ్వి ''కోతలు కొయ్యమంటే పెద్దకూతురువి'' అన్నాడు.

సావిత్రి నవ్వి "నువ్వు చాలా తెలివిగలవాడివి బావా" అన్నది.

''థాంక్స్!....సరేగాని సావిత్రీ! ఇంత కష్టపడి పెళ్ళిసంబంధం కుదిర్చావు? నీకేం కావాలో చెప్పు'' అన్నాడు సారథి.

"ఇస్తావా?"

"తప్పకుండా, నీకు కాదంటానా?"

"పోస్లేబావా! అమాకేచాలు"

"అట్లాకాదు. కోరుకోవాలి"

"సాయంత్రం....సినిమాకెళదాం"

"ఇంతచిన్నకోరికా?"....ఆల్ రైట్. తప్పకుండా వెళదాం. ఐతే వొక్కషరతు. సాయంత్రం ఆఫీసునించి యింటికొచ్చేసరికి ఆలస్యం ఔతుందేమో? కనుక నువ్వే అక్కడికొచ్చెయ్. కలిసి వెళదాం"

"ఓకే"

ఆఫీసులో పనంతా ముగించుకునే సరికి ఐదున్నర కావచ్చింది. సారథి బద్ధకం వొదిలేలా వొళ్ళొకసారి విరుచుకుని డ్రాయర్ తాళంవేసి లేవబోతూ యెదుట కుర్చీలో కూచుని ఇంగ్లీషు సినిమా పత్రిక తిరగేస్తున్న మూర్తితో "పోదామా?" అన్నాడు. మూర్తి పత్రిక మూసి పట్టుకుని "పద" అన్నాడు. ఇద్దరూ బైటికివొచ్చి కాంటీన్ చేరుకున్నాక "మధ్యాహ్నం మీ బావమరిది వొచ్చాడు ఆఫీసుకి" అన్నాడు మూర్తి.

"మా బావమరిదా? ఎవరు?" అన్నాడు సారథి.

"ఆ అదేనోయ్. నువ్వు చేసుకోబోయే అమ్మాయి అన్నగారు"

"రాజారావుగారబ్బాయా? కనిపించలేదే?"

"నీకోసంరాలేదులే. నాకోసంవొచ్చాడు"

"నీకు తెలుసా అతను?"

"మేం ఎస్సెల్సీదాకా కలిసిచదువుకున్నాం. నీ సంగతి కూడా వొచ్చిందిలే మామాటల్లో!"

"ఏం అడిగాడేవిటి?" అన్నాడు సారథి నవ్వి.



*గుమాస్తా ఫోనులో యజమానితో: "చిత్తం....లేదండి.... ఆఫీసులో జలుబుచెయ్యనివాణ్ణి నేనొక్కణ్ణేనండి. అందుకనే సెలవుపెట్టలేనండి."*

"చాలా అడిగాడులే.అంతా నీకు'ఫర్'గానే చెప్పాను. చివరికి సావిత్రిగారి సంగతికూడా అడిగాడు" అన్నాడు మూర్తి.

''దానిసంగతెందుకు ?''

''నీకూ వాళ్ళకీ ఉన్న చుట్టరికం సంగతోయ్ ! ఏమీలేదు. ఇద్దరిదీ వొక్క-శాఖ కూడా కాదనిచెప్పాను. అదిసరేగాని సారథీ! వొక్క-మాట అడుగుతాను చెబుతావా ?'' అన్నాడు మూర్తి.

''అడుగు.''

''మా సావిత్రి మా సావిత్రని చెప్పుకుంటావుకదా ? ఇట్లా వాళ్ళ సంబంధమేదో చూడకపోతే ఆ పిల్లనే చేసుకోరాదుటోయ్! శాఖాంతరంఅని మీ నాన్న వొప్పుకోడనా?"

సారథి విభ్రాంతపోయాడు.

''బానోయ్ !....ఇంతదాకా వొచ్చింది గనక చెబుతున్నాను. ఊళ్ళో అందరూ అదే అనుకుంటున్నారు. ఆ అమ్మాయికేవిటి తక్కు-వ ? అసలీ సంగతి మీ అమ్మగారికన్నా తట్టలేదా ?''

''ఊళ్లో అంతా అనుకుంటున్నారా ?'' అన్నాడు సారథి తడారిపోయిన గొంతుతో.

''ఆ....సుబ్రహ్మణ్యంకూడా అదే అడిగాడు. మీ యిద్దరూ బాగా స్నేహంగా ఉంటారనిమాత్రం చెప్పాను.''

సారథి రాయిలాగా వొక్క-క్షణం కూచుని ''వొస్తాను బ్రదర్'' అని వడివడిగా వీధిలోకి వొచ్చేశాడు.

సారథి రోడ్‌మీదికి వొచ్చేసరికి అప్పుడే రిక్షా దిగిన సావిత్రి యెదురువొచ్చింది. ఆమెను చూడంగానే చటుక్కు-న మొహం తిప్పుకున్నాడు అతను. పొద్దుటివరకూ ఆమె మీద తన మనసులో పొంగిపొరలిన నిష్క-ల్మషమయిన వాత్సల్యం విరిగిపోయినట్టూ, తనేదో తప్పుచేసినట్టూ అనుభూతి చెందసాగాడతను. సావిత్రి ''బావా'' అని కేకవేసి నప్పుడుకూడా నిలబడ్డాడేగాని ఆమెవంక చూడలేకపోయాడతను.

''అలా ఉన్నావేమిటి బావా ?'' అన్నది సావిత్రి.

తానున్నది రోడ్‌మీద అన్న స్పృహరాగా, అతను ఉద్వేగాన్ని అణుచుకుని ''పద సినిమాకు పోదాం'' అన్నాడు.

''నాకు ఆకలేస్తోంది. ఏదన్నా తిని పోదాం.''

సారథి చిరాగ్గా ''ఇంటిదగ్గర తినిరాలేదూ?....పద'' అన్నాడు.

సావిత్రి చేవురించిన ముఖంతో ''పోనీ వొద్దులే'' అన్నది.

సారథి ''బతిమాలించుకోవాలా ? పద" అన్నాడు.

సావిత్రి అతని వెనక కాంటీన్‌లోకి వెళ్ళింది. నాలుగుసార్లు సర్వర్ వొచ్చి ఏం కావాలిసార్ అని అడిగి వెళ్లాక ఐదో సారి వొచ్చినప్పుడు "ఆవిడ కేంకావాలో యియ్యి" అన్నాడు సారథి. సావిత్రి ముభావంగా ఊరుకోవటంతో తానే ఏం కావాలో తెప్పించాడు సారథి. కాంటీన్ లోంచి బైటికివొచ్చాక "ఇంటికిపోదామా?" అన్నది సావిత్రి.

"సినిమా వొద్దా ?"

"ఎందుకులే ?"

సారథి అప్పటికి శాంత్త తెప్పరిల్లాడు. అతనికి మంచీ, చెడూ నిర్ణయించుకోగల



సత్తా లేకపోలేదు. ఐతే మూర్తి అన్న మాటలవల్ల కలిగిన అలజడి అతన్ని తాత్కా-లికంగా కంపింపచేసింది. ఆ అలజడి ఉపశమించటంతో అతను మామూలు మనిషై "కోపం వొచ్చిందా సావిత్రీ ? పద సినిమాకు పోదాం'' అన్నాడు.

సినిమాలోకూడా యెక్కు-వగా మాట్లాడలేదు సావిత్రి. ఇంటినించి బయలుదేరే టప్పుడు అతనితో[ఏవేవో]చాలామాట్లాడాలని బయల్దేరిందామె. కొట్టుకున్నా, తిట్టుకున్నా తనకోసం అతనూ, అతనికోసం తానూ పుట్టినట్టుగా మెలిగారు - పెరిగారు. అతనికి పెళ్ళికావటం కంటే తనకి సంతోషకరమైన విషయం ఏమీలేదు. పైగా రాజారావుగారి పిల్లకూడా చిదిపిదీపంపెట్టుకునేట్టువుంటుంది. సినిమా యింటర్వెల్ ఐపోయాక సావిత్రి

మెల్లిగా అడిగింది. "ఏంజరిగింది, బావా?" అని. సారధికి అసంగతంతా ఎట్లాచెప్పాలో వోపట్టాన తట్టలేదు. చివరికి మజిలీలు మజిలీలుగా "జరిగిందంతా చెప్పి నే నిప్పుడే వొస్తాను" అని బైటకి వెళ్ళిపోయాడు.

● ● ●

అతర్వాత నాలుగైదు రోజులదాకా సావిత్రి, సారధి కలుసుకోలేదు. మాట్లాడు లేదు. గిల్లి కజ్జాలతో పసిపిల్లల్లా అల్లరి చేస్తూండే వాళ్ళిద్దరూ గంభీరముద్ర ధరించి, తప్పించుకు తిరగటం మొదటిసారిగా గమనించింది రుక్మిణమ్మ. అవిడ కెంత ఆలోచించినా ఈ మిస్టరీ అంతుపట్టలేదు. 'వొదిన' కేమన్నా తెలుసేమోనన్న ఉద్దేశ్యంతో సుభద్రమ్మని కదలేసింది. అవిడా వెర్రిమొహమే వేసింది. చివరికి సావిత్రినీ. సారధినీ అడిగి తేల్చుకోవటానికే నిశ్చయం చేసుకున్నారు యిద్దరూను.

సావిత్రి తల్లి ఎంత అడిగినా మనసులో మాట చెప్పలేక పోయింది. అందులో చెప్పేందుకుమాత్రం ఏముంది? కాని రుక్మిణమ్మ అలా వొదిలి పెట్టేరకం కాకపోవటాన చివరికి కళ్ళ నీళ్ళతో జరిగిందంతా చెప్పింది. రుక్మిణమ్మ ముఖం దమ్మిడీ అంత ఐ పోయింది. ఎంత అప్రదిష్ట?

కొడుకునించి ఆరా తియ్యటానికి ప్రయత్నించి పరాజయంపొందిన సుభద్రమ్మకి, రుక్మిణమ్మకూడా తననించి తప్పుకు తప్పుకు తిరగటం మరో మిష్టరీఐంది. చివరికి అవిడ తన మనసులోదంతా భర్తదగ్గిర వెళ్ళబోసుకుంది. ముకుందరామయ్య నరసింహంతో వెళ్ళబోసుకున్నాడు.

ఆ రోజు మామూలుగా ఆఫీసునించి యింటికి వొచ్చిన సారధి యింట్లో అంతా అదోరకంగా ఉండటమూ, వొకళ్ళ నొకళ్ళు దొంగల్లాగా చూసుకోవటమూ, మునిమునిగా నవ్వుకోవటమూ గమనించి అయోమయంలోపడి తన గదిలోకి వెళ్ళిపోయాడు. బట్టలు విప్పుతుండగా బల్లమీదవున్న కార్డు అతనికంటపడింది. రాత అపరిచితమైందిగా కనిపించి ఉత్తరం అందుకుని కిటికీదగ్గిరకి వెళ్ళాడు. ఆ ఉత్తరం తెనాలినుంచి వొచ్చింది. మామూలు మాటలు ఐనాక.... "మీ సంప్రదాయానికి మా సంప్రదాయానికి కుదరదనిపించినందున మీ సంబంధం మేము వొదులుకుంటున్నాము ..." అని ఉన్నది. సారధిముఖాన కత్తివేటుకి నెత్తురు లేకుండాపోయింది. ఉత్తరాన్ని ముక్కలు ముక్కలుగా చింపి బైటికివిసిరేసి పోబోతూ పెరటిలో నిలబడివున్న సావిత్రిని చూసి ఆగిపోయాడు.

సావిత్రి చిన్నగా నవ్వి తలదించుకుంది. సిగ్గుపడుతూ. అప్పటికిగాని అతని మనస్సు కుదుటపడలేదు. □□□

---

### రచయితలకు మనవి

"జ్యోతి"కి రచనలు పంపేవారు అవి నిరాకరింపబడిన పక్షంలో వాటినిత్రిప్పిపంపగోరితే రచనలతోపాటు తగినన్ని స్టాంపులను జతచేసి పంపించాలని మనవి. రచనతో పాటు కాక తరువాత స్టాంపులు పంపవద్దని, అట్టివారికి రచనలు త్రిప్పిపంపడం కష్టసాధ్యమని గుర్తించాలనికూడా మా విజ్ఞప్తి.

—మేనేజింగ్ ఎడిటర్.



# సంప్రదాయాలు

ఎమ్. సీతాగోపాల్



"రాజూ"

"అమ్మా"

"ఇవాళ బావ వస్తాడట స్టేషన్ కి వెళ్లాలి."

"నాకు వీలవదమ్మా"

"సరే నీ యిష్టం" అంటూ నిట్టూర్చింది రాజేశ్వరమ్మ.